ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
సోమవారం 27, జులై 2026 www.prajajyothinews.com పేజీలు :10

## నీట్ లో ఉత్తమ ర్యాంక్ సాధించిన
# కోరుట్ల విద్యార్థిని దేగామ శ్రీనుత



(కోరుట్ల, ప్రజా జ్యోతి, జూలై 26) కోరుట్ల పట్టణానికి చెందిన శ్రీ శివమార్కండేయ కోటినవదుర్గ దేవాలయ ప్రధాన అర్చకులు దేగామ ప్రదీప్ శర్మ --లక్ష్మీ శరణ్య దంపతుల కుమార్తె దేగామ శ్రీనుత ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో 577 మార్కులు సాధించి ఆల్ ఇండియా 19537 ర్యాంకు సాధించింది. అలాగే ఈ డబ్ల్యూ ఎస్ కోటాలో 2251 ర్యాంకు సాధించింది. శ్రీనుత పదవ తరగతి వరకు స్థానిక అక్షర హైస్కూల్ కోరుట్ల లో చదివి ఇంటర్మీడియట్



## పర్యావరణ పరిరక్షణకు నాంది పలికిన
# అద్వితా ఇంటర్నేషనల్ స్కూల్

కరీంనగర్ టౌన్ జూలై 26 (ప్రజా జ్యోతి ) భగత్‌నగర్‌లోని అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో, పాఠశాల ఎకో క్లబ్ నిర్వహించిన "అద్విత ఎకో రన్ -- 2026" కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించ బడింది. "ప్రకృతి కోసం... భావి తరాల కోసం..." (ప్రకృతి కోసం. భవిష్యత్తు కోసం.) స్ఫూర్తిదాయక నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఎకో క్లబ్ విద్యార్థులే ఆలోచించి, ప్రణాళిక రూపొందించి, ముందుండి నిర్వహించడం విశేషం. పర్యావరణ పరిరక్షణపై సమాజంలో అవగాహన పెంపొందించడం, ప్రకృతి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని ప్రజల్లో నాటడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఉదయం 7.00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు మొక్కలు నాటి ప్రారంభించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా




అటవి అధికారి సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేయగా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హుస్సేన్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ , ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సురేష్ గౌరవ అతిథులుగా హాజరై కార్యక్రమానికి మరింత విశిష్టత చేకూర్చారు

# రైతు సమస్యలపై గులాబీ సమరం

-నేడు పెద్దపల్లి కలెక్టరేట్ ముట్టడికి మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పిలుపు
-భారీగా తరలిరావాలని మండల రైతులను
కోరిన మాజీ జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి



## దిష్టి కుంభం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



వేములవాడ, జులై, 26: ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాసం సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన దిష్టి కుంభం కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ దిష్టి కుంభం కార్యక్రమం కేవలం ఆచారం మాత్రమే కాదని, సమాజమంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలనే సంకల్పానికి ప్రతీక అని అన్నారు. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని, అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జీవించాలని కోరుకునే గొప్ప సంప్రదాయమే ఈ కార్యక్రమమని పేర్కొన్నారు సుమారు 55 సంవత్సరాల క్రితం వెంకమ్మ అనే మహిళ ప్రారంభించిన దిష్టి కుంభం కార్యక్రమాన్ని ఆర్యవైశ్య



## అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు జాతీయ స్థాయి ఉత్తమ సామాజిక సేవా పురస్కారం

ముస్తాబాద్, జులై 26 ( ప్రజా జ్యోతి ): హైదరాబాద్, జూలై 26: సమాజ సేవలో విశిష్ట సేవలు అందిస్తూ నిరుపేదలు, వృద్ధులు, అనాథలు, ఆపన్నులకు అండగా నిలుస్తున్న అన్నపూర్ణమ్మ ఫౌండేషన్కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహితీ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రదానోత్సవంలో ఫౌండేషన్‌కు "ఉత్తమ సామాజిక సేవకుల జాతీయ పురస్కారం--2026" ప్రదానం చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని ఫౌండేషన్ సభ్యులు

# దిష్టి కుంభం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



**వేములవాడ,జులై,26:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాసం సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన దిష్టి కుంభం కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ దిష్టి కుంభం కార్యక్రమం కేవలం ఆచారం మాత్రమే కాదని, సమాజమంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలనే సంకల్పానికి ప్రతీక అని అన్నారు. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని, అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జీవించాలని కోరుకునే గొప్ప సంప్రదాయమే ఈ కార్యక్రమమని పేర్కొన్నారుసుమారు 55 సంవత్సరాల క్రితం వెంకమ్మ అనే మహిళ ప్రారంభించిన దిష్టి కుంభం కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం నిరంతరాయంగా కొనసాగించడం అభినందనీయమని కొనియాడారు. సమాజ శ్రేయస్సు కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక బాధ్యతలను కూడా నిర్వర్తించడం ప్రశంసనీయమని అన్నారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, వాటిలో సుమారు 45 శాతం పూర్తయ్యాయని చెప్పారు. రహదారి విస్తరణ, హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం వంటి పనులు వేగంగా సాగుతున్నాయని వివరించారుఆలయ అభివృద్ధికి అదనంగా అవసరమైన రూ. 99.40 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ నిధులతో ఆలయ ప్రాంగణాన్ని విస్తరించి, భవిష్యత్తు తరాలకు అనుగుణంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు, అధికారులకు విప్ కృతజ్ఞతలు తెలిపారుప్రాంత ప్రజలందరికీ ఎలాంటి అపశకునాలు, కీడు జరగకుండా, దిష్టి తొలగి సర్వత్రా శుభం కలగాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# వేములవాడబస్,డిపోనుండిఎనగల్,బండపల్లి,మరిమడ్లమీదుగాని జామాబాద్,జిల్లా సిరికొండ వరకు నూతన బస్ సర్వీస్ ప్రారంభం



**వేములవాడ,జులై,26:ప్రజాజ్యోతి.** ముఖ్య అతిథిగా హాజరై నూతన బస్ సర్వీస్ ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌రెండు జిల్లాలకు పెరగనున్న కనెక్టివిటీతిరుగు ప్రయాణంలో కరీంనగర్ వెళ్లనున్న బస్సువేములవాడ పట్టణం నుండి అన్ని ప్రాంతాలకు నూతన బస్ సర్వీస్ ప్రారంభం చేస్తున్నాం20 సంవత్సరాల తర్వాత బస్ సర్వీస్ ప్రారంభం చేయడం ఎంతో ఆనందంగా ఉందిప్రజా ప్రభుత్వంలో నూతనంగా 20 బస్సులను ఇవ్వడం జరిగిందిమొన్నటి రోజున చందుర్తి మండలం కొత్తపేట గ్రామానికి, పలు దేవాలయాలకు బస్సు సర్వీసు ఏర్పాటు చేసాంవేములవాడ రాజన్న ఆలయానికి మరో 99.40 కోట్లుమంజూరు అయ్యాయిగతంలో కేసీఆర్ నా లగ్గం ఇక్కడ అయ్యింది అని ఏట రాజన్న ఆలయానికి ఏట 100 కోట్లు ఇస్తానని మోసం చేశారు ప్రజా ప్రభుత్వంలోఇప్పటికీ150 కోట్లతో అభివృద్ధి పనులు శరవే గంగా జరుగుతున్నాయిసుమారు 46 శాతం పనులు పూర్తి కావడం జరిగింది99.40 కోట్లు నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు,ఇప్పటి వరకు 249.40కోట్లు రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ కోసం కేటాయించడం జరిగిందిమరో వెయ్యి సంవత్సరాల పాటు ఉండేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాంముంబయి నుండి వేములవాడ రాజన్న సన్నిధికి నూతన బస్ సర్వీస్ ఏర్పాటు చేశాం. ఆ బస్సు సర్వీసు దిగ్విజయంగా నడుస్తుందివేములవాడ నుండి యాదగిరిగుట్ట, తిరుపతి, శ్రీశైలం కు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశాంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ లాభాల్లో నడుస్తుందినియోజకవర్గ పరిధిలో వడ్డాడుమన్నెగూడం వంటి గ్రామాలకు నూతన బస్ సర్వీస్ ఏర్పాటు చేశాంఎనగల్ గ్రామంలో నూతన సబ్ స్టేషన్ పనులను ముమ్మరంగా జరుగుతున్నాయిఎనగల్ గ్రామంలో నూతన హై లెవల్ బ్రిడ్జి, మామిడిపల్లి గ్రామానికిదేవాలయానికి త్వరలోనే రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తాం200 కోట్లతో నిర్మాణం అవుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను చందుర్తి మండలానికి తేవడం జరిగింది. రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా ఉండాలి..

# జాతీయ తెలుగు విశేష ప్రతిభా పురస్కారం కు డాక్టర్ వాసవి పరశురాములు ఎంపిక

**– వివేక రచయితల సంఘం జిల్లా కార్యదర్శి దుంపెన రమేష్ వెల్లడి....**

ఎల్లారెడ్డిపేట జూలై 26 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన డాక్టర్ వాసవిని పరశురాములు జాతీయ తెలుగు విశిష్ట ప్రతిభా పురస్కారం కు ఎంపికైనట్లు తెలంగాణ వివేక రచయితల సంఘం జిల్లా కార్యదర్శి దుంపెన రమేష్ ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా తెలంగాణ వివేక రచయితల సంఘం జిల్లా కార్యదర్శి దుంపెన రమేష్ మాట్లాడుతూ డాక్టర్ వాసవిని పర్శ రాములు తెలంగాణ పరిసరాల్లో తెలుగు సాహిత్యం లో ఎనిలేని కృషి చేశారని అనేక రచనలు చేసి చిన్నపిల్లల కవిత్వాన్ని చుకు చుకు రైలు రైలు, చల్ చల్ గుర్రం ,చిర్రగోని, నారు మడి ,మట్టిలో మాణిక్యం ,బతుకమ్మ ,గొర్రెపిల్ల డాక్టర్ పరశురాములు బాల శతకం, నాన్న చెప్పిన కథలు జానపద పాటలు తంగేడు చెట్టు వంటి బాలసాహిత్యంలో ఒక పరిశీలనగా తెలంగాణ వ్యవహారిక భాషా పదాలను కర్రెద్దు దాదాపు 20 కి పైగా పుస్తకాలు రచించాడని తెలుగు బాల సాహిత్యంలో పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ పొందారు. వీరి రచనలు ఇతర భాషలకు అనువాదం అయ్యాయి . అధ్యాపకుడిగా బోధనలు చేస్తూ 500 పైగా వ్యాసాలు రాశారని తెలిపారు. జాతీయ తెలుగు సార్వత్రిక పరిషత్ ఆధ్వ



ర్యంలో జులై 28 మంగళవారం సాయంత్రం న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులు పాల్గొంటారని అధ్యక్ష కేశవరాజు రాంప్రసాద్ ప్రకటించారని దుంపిన రమేష్ తెలిపారు అతనిని పలువురు రచయితలు అభినందించారు

## కొలనూర్ గ్రామంలో పోచమ్మ బోనాలు



**కొనరావుపేట, జూలై.27(ప్రజాజ్యోతి)**కొనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. బైండ్ల వారి డప్పు చప్పుళ్ళ మధ్య మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని పోచమ్మ ఆలయానికి వెళ్లి నైవేద్యాలు సమర్పించి మొక్కులు మొక్కారు. గ్రామ ప్రజలంత సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జలగం అరవింద్ రావు,సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు,పద్మనాయక వేలమసంగం అధ్యక్షులు ఐనేని శంకర్ రావు ,ఉపాధ్యక్షులు సంకినేని చొక్కరావు,ప్రధాన కార్యదర్శి ఐలేని సంపత్ రావు, కోశాధికారి సంకినేని రాజేశ్వరరావు,ప్రచార కార్యదర్శి సంకినేని బాలచంద్రరావు,మరియు సంఘ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## సోమరం పేట గ్రామంలో పోచమ్మ బోనాలు



**ఇల్లంతకుంట జూలై 26(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని సోమవారం పేట గ్రామంలో ఆదివారం రోజు గ్రామ సర్పంచ్ భారతమ్మ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ భారతమ్మ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామములో పోచమ్మ బోనాలు తీయుట ఆనందంగా ఉందని పోచమ్మ తల్లినీ వర్షాలు సకాలంలో కురవాలని పాడిపంటలు పండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ పోచమ్మ దేవతను కోరుకున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ లక్ష్మారెడ్డి...మాజీ ఎంపీపీ లు ఉట్కూరు వెంకటరమణ రెడ్డి వడ్డే శ్రీనివాస్ రెడ్డి. ఏ ఎమ్ సి డైరెక్టర్ సురేందర్ రెడ్డి..మాజీ సర్పంచ్ కసం శ్రీనివాస్ రెడ్డి.. ఉప సర్పంచ్ గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎలభాకలో పోలు వెంకటరాజం ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పింగిలి రమేష్ నివాళి



**వీణవంక, జులై 26(ప్రజాజ్యోతి )** వీణవంక మండలం ఎలభాక గ్రామానికి చెందిన దివంగత పోలు వెంకటరాజం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలు వెంకటరాజం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, పోలు వెంకటరాజం సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కుటుంబ సభ్యులు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలు శ్రీనివాస్, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని పోలు వెంకటరాజానికి ఘనంగా నివాళులర్పించారు.

## దిష్టి కుశీభం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు



**వేములవాడ,జులై,26:ప్రజాజ్యోతి.** ఆషాడ మాసంలో ఊరు గ్రామదేవతలను పూజించే కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి అమ్మవారికి వేములవాడ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే దిష్టి కుశీభం కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప. రామకృష్ణ రాష్ట్ర అధికార ప్రతినిధి చేన్నమనేని వికాస్ బాబు జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ కౌన్సిలర్స్ తదితరులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో ఉండేలా ఆశీర్వదించి పాడిపంటలు వ్యాపారాలు సాగేలా దీవించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమ నిర్వాహకులు వైశ్య సంఘం ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి పూజలు నిర్వహించారు కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వంగల శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు రేగుల సంతోష్ నాయకులు రేగుల శ్రీకాంత్ మామిళ్ళ లక్ష్మీరాజ్యం గుడిసె మనోజ్ సగ్గు రాహుల్ కీసర యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గంగాధర క్షేత్రంలో ఆషాడమాస వేడుకలు



**ఇల్లంతకుంట జూలై 26 (ప్రజజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో ఆదివారం రోజు ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని వేడుక´లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని శాకాంబరి అవతారంలో అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. పెద్ద ఎత్తున మహిళలు భక్తులు ఆలయంలోకి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల కూరగాయలతో, వివిధ రకాల పండ్లతో, అమ్మవారి అలంకరణ ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు, ప్రముఖ పురోహితులు, మూగు నాగరాజు శర్మ, నరసయ్య పంతులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రత పాటిస్తున్న వాహనదారులకు పూలతో అభినందనలు



**ఇల్లంతకుంట జూలై 26 (ప్రజజ్యోతి)** రోడ్డు భద్రత లో భాగంగా ఆదివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో వాహన తనిఖీలలో భాగంగా ఎస్సై సిరిసిల్ల అశోక్ వాహనదారులకు రోడ్డు భద్రతలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి వాహానాలు నడిపిన వారికి పుష్పాలను అందించి అభినందించారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ను ధరించి వాహనలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి,కొమురయ్య కానిస్టేబుళ్లు, పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు నాంది పలికిన

# అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్ '



**కరీంనగర్ టౌన్ జూలై 26 (ప్రజా జ్యోతి )** భగత్‌నగర్‌లోని అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో, పాఠశాల ఎకో క్లబ్ నిర్వహించిన “అద్వైత ఎకో రన్ -- 2026” కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. “ప్రకృతి కోసం... భావి తరాల కోసం...” (ప్రకృతి కోసం. భవిష్యత్తు కోసం. ) స్ఫూర్తిదాయక నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఎకో క్లబ్ విద్యార్థులే ఆలోచించి, ప్రణాళిక రూపొందించి, ముందుండి నిర్వహించడం విశేషం. పర్యావరణ పరిరక్షణపై సమాజంలో అవగాహన పెంపొందించడం, ప్రకృతి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని ప్రజల్లో నాటడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఉదయం 7.00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు మొక్కలు నాటి ప్రారంభించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేయగా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హుస్సేన్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సురేష్ గౌరవ అతిథులుగా హాజరై కార్యక్రమానికి మరింత విశిష్టత చేకూర్చారు. ఈ కార్యక్రమం పాఠశాల చైర్మన్ కొమరయ్య సౌగాని మరియు డైరెక్టర్ అనుదీప్ సౌగాని దూరదృష్టి, ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న నిబద్ధతతో విజయవంతంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన ఫ్లాష్‌మాబ్ మరియు సుస్థిరత రెక్కలు విప్పడం” అనే సందేశాత్మక నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రదర్శన కళల ద్వారా పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి ప్రేమ, బాధ్యతాయుత జీవన విధానం, భావి తరాలకు పచ్చని భూవి ని అందించాల్సిన అవసరాన్ని విద్యార్థులు ఎంతో హృద్యంగా ఆవిష్కరించారు. ఈ ఎకో రన్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎకో క్లబ్ సభ్యులు పర్యావరణ పరిరక్షణ సందేశాలతో కూడిన క్లాత్ బ్యానర్లను ప్రదర్శిస్తూ, మొక్కలను పంపిణీ చేయడం ద్వారా ప్రతి ఒక్కరినీ పచ్చదనం వైపు అడుగులు వేయాలని ప్రేరేపించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ప్రకృతిని సంరక్షిస్తూ పర్యావరణ హిత జీవన విధానాలను అవలంబిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్య అతిథులు, అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల్లో పర్యావరణ బాధ్యతను పెంపొందించే ఇటువంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలనే విద్యార్థుల సంకల్పాన్ని ప్రశంసించారు. కార్యక్రమం అనంతరం అతిథులకు, పాల్గొన్న వారందరికీ ఆరోగ్యకరమైన చిరుధాన్య మాల్ట్ అందజేయగా, కృతజ్ఞతలతో కార్యక్రమం ముగిసింది. “



## వాసుదేవ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



**కరీంనగర్ టౌన్ జూలై 26(ప్రజా జ్యోతి)** వాసుదేవ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈరోజు కట్టారాంపూర్, గౌతమీనగర్, అయోధ్యనగర్, బాబానగర్ మరియు వాసుదేవ కాలనీ ప్రాంతాల ప్రజల కు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరంలో సుమారు 100 మంది ప్రజలు ఉచిత వైద్య సేవలను పొందారు. వారిలో 35 మందికి ఈసీజీ (ఈ సి జి ) పరీక్షలు, అలాగే ప్రతి ఒక్కరికీ రక్తంలో చక్కెర (షుగర్) పరీక్షలు నిర్వహించబడినాయి. పరీక్షల అనంతరం ముగ్గురు రోగుల్లో గుండె సంబంధిత సమస్యలు గుర్తించగా, 19 మందికి కొత్తగా మధుమేహం మరియు 23 మందికి అధిక రక్తపోటు ఉన్నట్లు నిర్ధారించబడింది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రతి లబ్ధిదారునికి ఒక జూట్ బ్యాగ్, ఒక కిచెన్ కిట్ మరియు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయబడినాయి. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని డిప్యూటీ మేయర్ సునీల్ రావు ప్రారంభించగా, స్థానిక కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసుదేవ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇటీవల చిన్న వయస్సులోనే మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ వంటి జీవనశైలి వ్యాధులు అధికంగా కనిపిస్తున్నాయని తెలిపారు. వీటి నివారణకు సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజుకు కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మరియు మద్యం, ధూమపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. శిబిరంలో పాల్గొన్న ప్రతి లబ్ధిదారునికి ఒక నెలపాటు ఉచిత ఓపీ (ఓ పి ) సేవలు అందించనున్నట్లు తెలిపారు. అలాగే భవిష్యత్తులో నిర్వహించే ప్రతి వైద్య శిబిరంలో ఈసీజీ పరీక్షలను కూడా అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు. ఈ శిబిరంలో వాసుదేవ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, డాక్టర్ బి.ఎస్. రాజు, డాక్టర్ ఉదయ్, డాక్టర్ సాయి మేఘన, డాక్టర్ సాయి ప్రీతమ్, డాక్టర్ ఆర్.పీ. ప్రసాద్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా-137గా ప్రతినిధులు జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్, ఇంజి. కోలా అన్నారెడ్డి, పులాల శ్యామ్, అల్లాడి ఆనంద్ కుమార్ శర్మ తదితరులుపాల్గొన్నారు.



# దిష్టి కుంభం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు



వేములవాడ,జులై.26:ప్రజాజ్యోతి. ఆషాఢ మాసంలో ఊరు గ్రామదేవతలను పూజించే కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి అమ్మవారికి వేములవాడ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే దిష్టి కుశీభం కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప. రామకృష్ణ రాష్ట్ర అధికార ప్రతినిధి చేన్నమనేని వికాస్ బాబు జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ కౌన్సిలర్స్ తదితరులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో ఉండేలా ఆశీర్వదించి పాడిపంటలు వ్యాపారాలు సాగేలా దీవించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమ నిర్వాహకులు వైశ్య సంఘం ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి పూజలు నిర్వహించారు కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వంగల శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు రేగుల సంతోష్ నాయకులు రేగుల శ్రీకాంత్ మామిళ్ళ లక్ష్మీరాజ్యం గుడిసె మనోజ్ సగ్గు రాహుల్ కీసర యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణాపై వీణవంక పోలీసుల ఉక్కుపాదం

**– ట్రాక్టర్ స్వాధీనం.. డ్రైవర్ ఓనర్ అరెస్ట్.. కేసు నమోదు**

వీణవంక, జూలై 26 ( ప్రజాజ్యోతి ) వీణవంక మండలంలోని మామిడాలపల్లి మానేరు వాగు నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిని వీణవంక పోలీసులు అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. అక్రమ ఇసుక రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇసుకతో వెళ్తున్న టీ ఎస్ 22 టీ ఏ 3259 నంబర్ గల ట్రాక్టర్, ఏపీ ఐ యు 6009 నంబర్ గల ట్రాలీని స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ కమ్ ఓనర్ జక్కుల అనిల్ (31), తండ్రి రాజమల్లు, మామిడాలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతనిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలించడం చట్టరీత్యా నేరమని, అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై నిరంతర నిఘా కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.



# అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు జాతీయ స్థాయి ఉత్తమ సామాజిక సేవా పురస్కారం







ముస్తాబాద్, జులై 26 (ప్రజా జ్యోతి): హైదరాబాద్, జూలై 26: సమాజ సేవలో విశిష్ట సేవలు అందిస్తూ నిరుపేదలు, వృద్ధులు, అనాథలు, ఆపన్నులకు అండగా నిలుస్తున్న అన్నపూర్ణమ్మ ఫౌండేషన్కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహితీ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రదానోత్సవంలో ఫౌండేషన్‌కు “ఉత్తమ సామాజిక సేవకుల జాతీయ పురస్కారం--2026” ప్రదానం చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని ఫౌండేషన్ సభ్యులు కుర్ర సావిత్రి, గొప్ప విజయలక్ష్మి, బొప్ప పద్మలత, మద్ది వేణి, స్వరూప, పిల్లలమరి విజయ అందుకున్నారు. కార్యక్రమంలో బహుజన సాహితీ అకాడమీ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వద్దూరి లక్ష్మణ్ చేతుల మీదుగా ఫౌండేషన్ సభ్యులకు అవార్డు, ప్రశంసాపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ గత కొన్నేళ్లుగా ఎలాంటి స్వార్థం లేకుండా సమాజంలోని పేదలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆపన్నులకు నిత్యావసర వస్తువులు, ఆహారం, ఇతర సేవలను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. మానవతా విలువలను చాటుతూ చేస్తున్న సేవలకు గుర్తింపుగానే ఈ జాతీయ పురస్కారం లభించిందని పేర్కొన్నారు. అవార్డు అందుకున్న ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, తమ సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో గౌరవించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ పురస్కారం తమపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవలో మరింత నిబద్ధతతో పనిచేస్తూ అవసరమైన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఫౌండేషన్‌కు జాతీయ స్థాయి పురస్కారం రావడంతో సభ్యులు, సేవా దాతలు, శ్రేయోభిలాషులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఫౌండేషన్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



ఇల్లంతకుంట జూలై 26 (ప్రజాజ్యోతి) పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను సాంకేతిక పరిజ్ఞానంతో వెతికి ఫిర్యాదురాలికి అందజేసిన ఇల్లంత కుంట ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ వివరాల్లోకి వెళ్తే అంతగిరి గ్రామానికి చెందిన సుధగోని పద్మ తన సెల్ ఫోన్ ని 20 రోజుల కిందట పోగొట్టుకోవటం జరిగింది. దానిని పోర్టల్ సాంకేతిక పరిజ్ఞానంతో వెతికి పట్టుకొని ఆదివారం రోజు పోలీసు స్టేషన్ నందు పద్మకు ఎస్ ఐ అశోక్ అందజేశారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మహేష్ పాల్గొన్నారు

## ప్రాథమిక వైద్యశాలలో పెద్ద డాక్టరే కరువాయే.. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన పరిచే డాక్టరే లేక పాయే

**– లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమౌళి..**



ముత్తారం జూలై 26 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ వైద్య శాలలో డాక్టర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని లక్కారం గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమౌళి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం లోని వైద్య శాల లో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ అమరేందర్ రావు గత 20 రోజుల క్రితం సెలవు పై వెళ్లగా ఆనాటి నుండి ఇప్పటి వరకు వైద్యుడిని నియమించ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో ప్రజలు సీజనల్ వ్యాధులతో బాధ పడుతున్నారని గ్రామాలలో క్యాంపులు నిర్వహించి ప్రజలకు అవగాహన పరిచే డాక్టరే లేరని పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే వైద్యశాల లో వైద్యుడిని నియమించి గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు.

## ఘనంగా విజయ్ దివస్ దినోత్సవం వేడుకలు



రాజన్నసిరిసిల్ల ప్రతినిధి జూలై25(ప్రజాజ్యోతి )సిరిసిల్ల మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడపు రవీందర్ ఆధ్వర్యంలో కార్గిల్ లేక్ వద్ద ఆదివారం సిరిసిల్ల లో విజయ్ దివస్ వేడుకలు జరిపారు ఈ సందర్భంగా ఆడెపు రవీందర్ మాట్లాడుతూ దేశ చరిత్రలో1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో మన భారత సైనికులు అసాధారణ ధైర్యంతో పోరాడారు. ఈ యుద్ధంలో 527 మంది వీరులు తమ ప్రాణాలను అర్పించి దేశానికి అమరత్వం పొందారు. వారి త్యాగం, సాహసం, దేశభక్తి మనందరికీ ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయ జూలై 26న మనం ఆ వీరులను స్మరించుకుంటూ సిరిసిల్ల కార్గిల్ లేక్ వద్ద వైజయంతి యుద్ధ ట్యాంకర్ వద్ద అమరులైన యుద్ధ వీరులకు ఘన నివాళు అర్పించారు ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని మాజీ భారత సైనికులకు చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, పుర ప్రముఖులు, భారతీయ జనతా పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ ఎర్రం వెంకట్రాజం గారు, ఎర్రం మహేష్, శీలం రాజు, నవీన్ యాదవ్, నాగుల శ్రీనివాస్, గాజుల వేణు, వేముల వైశాలి, మోర శ్రీహరి, అంకారాపు రాజు, చేపూరి అశోక్ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పేకాట రాయుళ్ల అరెస్ట్

చిగురుమామిడి/జూలై 26, ప్రజా జ్యోతి, చిగురు మామిడి మండల రేకొండ గ్రామంలో రహస్యంగా పేకాట ఆడుతున్న 12 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై జగదీశ్వర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం...?రేకొండలో గుట్టుచప్పుడు కాకుండా జూదం ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సై జగదీశ్వర్ నేతృత్వంలో అర్ధరాత్రి వేళ స్థావరంపై దాడి చేసి, పేకాట ఆడుతున్న 12 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నట్లు , వారి వద్ద నుంచి ?26,000 నగదుతో పాటు జూదానికి ఉపయోగిస్తున్న 11 స్మార్ట్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.?ఈ సందర్భంగా ఎస్సై జగదీశ్వర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదని హెచ్చరించారు.అదుపులోకి తీసుకున్న 12 మంది నిందితులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాల జాతర - బోనమెత్తిన నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు



కరీంనగర్ కార్పొరేషన్ జులై 26(ప్రజా జ్యోతి ):- ఆషాడమాసం సందర్భంగా కరీంనగర్ నగరంలోని మార్కండేయనగర్, రాంనగర్ ప్రాంతాలలో పోచమ్మ తల్లి బోనాల జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మార్కండేయనగర్ పద్మశాలి సంఘం, రాంనగర్ మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు , కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సునీల్ రావు భక్తిశ్రద్ధలతో నెత్తిన బోనమెత్తి అందరి దృష్టిని ఆకర్షించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలతో కలిసి డప్పు చప్పుళ్ల మధ్య ఉత్సాహంగా సాగిన ఊరేగింపులో ఆయన పాల్గొన్నారు. అనంతరం పోచమ్మ తల్లి దేవాలయానికి చేరుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తితో మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన ఈ బోనాల పండుగను ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కార్పొరేటర్ గాజ రామ-శివరాం, 13వ డివిజన్ కార్పొరేటర్ తేల్ల లక్ష్మి-రమేష్, పద్మశాలి, మున్నూరు కాపు సంఘాల పెద్దలు, స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు..



ముత్తారం జూలై, 26 (ప్రజా జ్యోతి) మండలంలోని ఓడేడ్ గ్రామ ఎస్సీ కాలనీ కి చెందిన పోలం మల్లక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతిరాలి కుటుంబాన్ని ఆదివారం మాజీ జెడ్పిటిసి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగినేని జగన్ మోహన్ రావు పరామర్శించి, మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృత్రాలి భర్త పోలం పోషాలకి 2000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే ఓడేడు గ్రామానికి చెందిన శీలం అశోక్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి, మృతుడి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జగన్ మోహన్ రావు వెంట సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోల్నొని బుచ్చంరావు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్, మాజీ ఎంపిటిసి శీలం తిరుపతి,కేవిచారి,రెండో వార్డు సభ్యులు కోలిపాక లక్ష్మీ చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్కినేని కర్ణాకర్ రావు, దేవునూరి సదానందం పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై గులాబీ సమరం

**-నేడు పెద్దపల్లి కలెక్టరేట్ ముట్టడికి మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పిలుపు**

**-భారీగా తరలిరావాలని మండల రైతులను కోరిన మాజీ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి**

పెద్దపల్లి ప్రతినిధి, జూలై 26, ప్రజా జ్యోతి: రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భారత రాష్ట్ర సమితి క్షేత్రస్థాయి పోరాటానికి సిద్ధమైంది. ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం ఉదయం 10:00 గంటలకు పెద్దపల్లి కలెక్టరేట్ ముట్టడితో పాటు భారీ రైతు ధర్నా చేపట్టనున్నట్లు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ముట్టడి పోరాటానికి రైతుల ఆశయ సాధనకు అనుగుణంగా, రైతాంగ హక్కుల పరిరక్షణ కోసం సమరభేరి మోగిస్తామని, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై కలెక్టరేట్ వేదికగా నిలదీస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మాజీ జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ముట్టడి విజయవంతం చేయాలిరైతుల కష్టాలు తీర్చేవరకు బీఆర్ఎస్ పార్టీ విశ్రమించదని సోమవారం నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేసేందుకు మండలంలోని, పార్టీ శ్రేణులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.



# పోగొట్టుకున్న బంగారాన్ని వెతికి అందించిన టూ టౌన్ పోలీసులు



కరీంనగర్ క్రైం, జూలై 26, (ప్రజాజ్యోతి): రోడ్డుపై అనుకోకుండా పోగొట్టుకున్న 2.5 తులాల బంగారు మంగళసూత్రాన్ని కేవలం 48 గంటల్లోనే గుర్తించి బాధితురాలికి అందజేసి కరీంనగర్ టూ టౌన్ పోలీసులు మరోసారి తమ సమర్థతను నిరూపించారు.కరీంనగర్‌లో సీడీపీఓగా పనిచేస్తున్న సిగిరి శ్రీలత ఇటీవల మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌కు షాపింగ్‌కు వెళ్లిన సందర్భంగా తన 2.5 తులాల బంగారు మంగళసూత్రాన్ని రోడ్డుపై పోగొట్టుకున్నారు. దీనిపై సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ఘటనాస్థల పరిసరాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను నిశితంగా పరిశీలించారు.సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీల సహాయంతో పోలీసులు 48 గంటల్లోనే మంగళసూత్రాన్ని గుర్తించి స్వాధీనం చేసుకుని బాధితురాలికి అప్పగించారు.విలువైన ఆభరణాన్ని తిరిగి అందించిన పోలీసుల సేవలను శ్రీలత కొనియాడుతూ పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన క్రైమ్ టీం కానిస్టేబుళ్లు సాయికిరణ్,అజయ్ కుమార్‌లను టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.వారి అప్రమత్తత, అంకితభావం, వృత్తి నైపుణ్యం ఆదర్శప్రాయమని ప్రశంసించారు.

# శ్రీరామ్ నగర్ రోడ్ నెం.1 లో రూ. 31 లక్షలతో సి.సి. రోడ్డు, పైప్ డ్రైన్ పనులకు శంకుస్థాపన



కరీంనగర్ కార్పొరేషన్, జులై 26(ప్రజా జ్యోతి ):- కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 21వ డివిజన్ శ్రీరామ్ నగర్ రోడ్ నెం. 1 లో అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ప్రజల మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం రూ. 31 లక్షల మునిసిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న పైప్ డ్రైన్, సి.సి. రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, నగరపాలక సంస్థ డిప్యూటి మేయర్, యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక 21వ డివిజన్ కార్పొరేటర్ వరాల నరసింగం, కాలనీ పెద్దలు, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన అరుణ్



మెట్‌పల్లి, జూలై 26, ప్రజా జ్యోతి: మానవత్వానికి నిదర్శనంగా మెట్‌పల్లి పట్టణానికి చెందిన యువ ఫొటోగ్రాఫర్ అరుణ్ అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడేందుకు ముందుకొచ్చారు. జగ్గసాగర్ గ్రామానికి చెందిన కృష్ణ అనే వ్యక్తి మెట్‌పల్లిలోని శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా, అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరమైంది. రక్తదాత కోసం ఆందోళన చెందుతున్న కుటుంబ సభ్యులు రక్తదాతల అనుసంధానకర్తలు ఉదయ్ కుమార్, పుల్ల వెంకటేష్‌ను సంప్రదించారు. వెంటనే వారు మెట్‌పల్లికి చెందిన మేఘన స్టూడియో ఁ కిడ్స్ స్టూడియో యజమాని, ఆక్టివ్ బ్లడ్ డోనర్, మెట్‌పల్లి కెమెరా క్లబ్ సభ్యుడు అరుణ్‌కు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అరుణ్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని బి పాజిటివ్ రక్తాన్ని దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అత్యవసర సమయంలో స్పందించి ప్రాణదాతగా నిలిచిన అరుణ్‌ను శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుడు డా. రవి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, మెట్‌పల్లి కెమెరా క్లబ్ సభ్యులు, రక్తదాతల అనుసంధానకర్తలు ఉదయ్ కుమార్, పుల్ల వెంకటేష్, యువజన సంఘాల ప్రతినిధులు, రోగి కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. "రక్తదానం మహాదానం.. మీ ఒక్క రక్తదానం మరొకరి జీవితాన్ని కాపాడగలదు" అంటూ స్వచ్ఛంద రక్తదాతలు మరింత మంది ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.

# నీట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించిన కోరుట్ల విద్యార్థిని దేగామ శ్రీనుత





(కోరుట్ల, ప్రజా జ్యోతి, జూలై 26) కోరుట్ల పట్టణానికి చెందిన శ్రీ శివమార్కండేయ కోటినవదుర్గ దేవాలయ ప్రధాన అర్చకులు దేగామ ప్రదీప్ శర్మ --లక్ష్మీ శరణ్య దంపతుల కుమార్తె దేగామ శ్రీనుత ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో 577 మార్కులు సాధించి ఆల్ ఇండియా 19537 ర్యాంకు సాధించింది. అలాగే ఈ డబ్ల్యూ ఎస్ కోటాలో 2251 ర్యాంకు సాధించింది. శ్రీనుత పదవ తరగతి వరకు స్థానిక అక్షర హైస్కూల్ కోరుట్ల లో చదివి ఇంటర్మీడియట్ హైదరాబాద్ లోని నారాయణ కాలేజీలో చదివి నీట్ లో ర్యాంక్ సాధించడంతో కోరుట్ల పట్టణానికి చెందిన పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్ గారు, శ్రీ శివమార్కండేయ కోటినవదుర్గ దేవాలయ చైర్మన్ జిల్లా ధనుంజయ శ్రీనుతను శాలువాతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, కోశాధికారి అందె రాజ్ కుమార్, అర్చకులు ప్రదీప్ శర్మ, శ్రీధర్ శర్మ, ఆలయ కమిటీ డైరెక్టర్ ఆడెపు నరేష్ కుమార్, పద్మశాలి యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు బండి సురేష్, ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్, కార్యవర్గ సభ్యులు గాజెంగి మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ అమరవీరులకు కొవ్వొత్తుల ర్యాలీతో ఘన నివాళి



మేడిపల్లి, జూలై 26: ప్రజా జ్యోతి కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలో కార్గిల్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి, కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు ప్రదర్శించిన అపార ధైర్యసాహసాలను కొనియాడుతూ, అమరవీరుల త్యాగాలకు గౌరవసూచకంగా రెండు నిమిషాల మౌనం పాటించారు. దేశ సరిహద్దుల్లో సైనికులు నిరంతరం అప్రమత్తంగా పోరాడుతుండటంవల్లే దేశ ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి గ్రామంలోని వివిధ యువజన సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్గిల్ అమరవీరులకు నివాళులర్పించారు.

## మల్లన్నపేట్ గ్రామానికి చెందిన బుర్ర శ్రీధర్ గౌడ్ అనే వ్యక్తి గత రెండు రోజులనుండి కనిపించడం లేదు



(గొల్లపెల్లి జులై 26 ప్రజాజ్యోతి) గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామానికి చెందిన బుర్ర శ్రీధర్ గౌడ్ (28) అనే వ్యక్తి శనివారం ఉదయం 7:00 గంటల నుండి కనిపించకుండా పోయాడు ఇతని ఎత్తు సుమారు 5.5 అడుగులు ఛామన ఛాయ కలిగి ఉంటాడు మిస్సింగ్ సమయంలో బ్లాక్ టీ-షర్ట్ మరియు ప్యాంట్ ధరించి ఉన్నాడని ఇతని తల్లి బుర్ర భాగ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది ఎం కృష్ణ సాగర్ రెడ్డి ఎస్ ఐ గొల్లపల్లి

## బాధితుడికి భరోసా.. చేయూతకు హామీ



కొడిమ్యాల, జూలై 26 (ప్రజాజ్యోతి): మండలం కోనాపూర్ గ్రామంలో ఇటీవల కుక్కల దాడిలో 25 గొర్రెలు మృతి చెందగా, మరో 25 గొర్రెలు తీవ్రంగా గాయపడిన విషయం విదితమే. ఈ ఘటనలో తీవ్రంగా నష్టపోయిన బాధితుడు మిరుపాల పర్వతాలను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే, ప్రభుత్వం తరఫున తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఐలాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ అమరవీరులకు ఘననివాళి



(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూలై 26) కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో భారత సరిహద్దుల వద్ద వాస్తవాధీన రేఖను దాటి మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్థాన్ సైన్యాన్నిసుమారు 80 రోజుల వీరోచిత పోరాటంతో తరిమికొట్టి 1999 జూలై 26న "ఆపరేషన్ విజయ్"విజయవంతంగా పూర్తి చేసిన భారత సైనికులకు కార్గిల్ యుద్ధంలో ప్రాణాలను అర్పించిన 527 మంది వీర సైనికులకు నివాళి. వారి ధైర్యం, సాహసం, త్యాగం భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది అన్నారు.